నేడు మంత్రివర్గ సమావేశం

- శ్వేతపత్రాలు, డిఎస్‌సిపై చర్చ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం జరగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలోని మొదటి అంతస్తులో ఉదయం 10 గంటలకు ఈ సమావేశం జరగనుంది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జరగనున్న తొలి మంత్రివర్గ సమావేశం. ఈ సమావేశంలో మెగా డిఎస్‌సి నోటిఫికేషన్‌పై చర్చ జరగనుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చంద్రబాబు 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై తొలి సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ నోటిఫికేషన్ విడుదలకు సంబంధించిన అంశాలపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచిన సామాజిక పింఛన్ల పెంపుపై కూడా చర్చ జరగనుంది. అదేవిధంగా శాఖలవారీ విడుదల చేయాల్సిన శ్వేతపత్రాలపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు, విద్యుత్ ప్రాజెక్టులతో పాటు 8 శాఖలకు సంబంధించిన శ్వేతపత్రాలపై చర్చ జరగనున్నట్లు తెలిసింది. వీటితోపాటు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపైనా చర్చ జరగనుంది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు దైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

మురళీధర్‌రెడ్డి, గోపికృష్ణ మృతి పట్ల సిఎం సంతాపం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సీనియర్ పాత్రికేయులు బి మురళీధర్ రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. ది హిందూ పత్రికతో పాటు పలు పత్రికల్లో మురళీధర్ రెడ్డి ఎంతో సమర్థవంతంగా పనిచేశారని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీతోపాటు శ్రీలంక, పాకిస్థాన్‌లో కూడా మురళీధర్ రెడ్డి కరస్పాండెంటుగా పనిచేసి రిపోర్టింగ్‌లో తనదైన ముద్ర వేశారని, అతనితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అతని మృతి విచారకరమని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

గోపికృష్ణ మృతి పట్ల దిగ్భ్రాంతి

అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన కాల్పుల ఘటనలో మృతిచెందిన బాపట్ల వాసి దాసరి గోపికృష్ణ మృతి పట్ల సిఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోపికృష్ణ మృతదేహాన్ని తన ఇంటికి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని, కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

తేనెటీగల దాడిలో గాయపడిన వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- వెదురుకుప్పం (చిత్తూరు జిల్లా)

తేనెటీగల దాడిలో గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలయ్యపల్లి గ్రామానికి చెందిన బండి నరసింహారెడ్డి (93) ఈ నెల 14న గ్రామ సరిహద్దులో కుటుంబ సభ్యులతో కలిసి గ్రామదేవతకు పూజలు చేస్తున్నారు. ఆ సమయంలో తేనెటీగలు ఒక్కసారిగా గుంపుగా వచ్చి నరసింహారెడ్డిపై దాడి చేశారు. తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను నిమిత్తం తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు.


నరసింహారెడ్డి (ఫైల్)

కర్రీ పాయింట్ వ్యాపారి హత్య

ప్రజాశక్తి - చీరాల

కర్రీ పాయింట్ వ్యాపారి దారుణ హత్యకు గురైన సంఘటన బాపట్ల జిల్లా చీరాలలోని ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చీరాలలోని సంగం థియేటర్ సమీపంలో కంచర్ల సంతోష్ (35) కర్రీ పాయింట్ నిర్వహిస్తుండగా, కర్రీ పాయింట్‌కు ఎదురుగా కె.ఉమామహేశ్వరరావు అనే వ్యక్తి పండ్ల వ్యాపారం చేస్తున్నారు. పండ్ల దుకాణం ఎదుట రోడ్డుపై ఉమామహేశ్వరరావు నీటిని పారబోశారు.

ఆ నీళ్లు కర్రీ పాయింట్ వరకు వెళ్లాయి. ఈ విషయమై సంతోష్, ఉమామహేశ్వరరావు మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ఉమామహేశ్వరరావు కత్తితో సంతోష్‌ను పొడిచాడు. తీవ్రంగా గాయపడిన సతీష్‌ను స్థానికులు చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉక్కు పరిరక్షణ దీక్షల్లో కూర్చున్న నాయకులు

స్టీల్‌ప్లాంట్‌ను కారుచౌకగా కొట్టేసేందుకు కుట్ర

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

మూడున్నర లక్షల కోట్ల రూపాయలు ఆస్తులు కలిగిన విశాఖ ఉక్కును కారుచౌకగా కొట్టేసేందుకు కార్పొరేట్ సంస్థలు ప్రయత్నాలు చేస్తున్నాయని, ఆ క్రమంలోని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ప్లాంట్‌ను వెంటిలేటర్‌పై పెట్టిందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 1228వకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వి.శ్రీనివాసరావు, బి.మల్లయ్య, తౌడన్న మాట్లాడుతూ.. సొంత గనులు లేకున్నా లాభాల్లో నడిచిన ఘన చరిత్రను స్టీల్‌ప్లాంట్ కలిగి ఉందన్నారు. అటువంటి కర్మాగారంపై ఆనేక ఆంక్షలు విధించి మోడీ సర్కారు నష్టాలవైపు నెట్టేస్తోందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను గుర్తెరిగి ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ప్లాంట్ విస్తరణ దిశగా చర్యలు తీసుకుంటే ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే విశాఖ ఉక్కును ఆధీనంలోకి తీసుకొని నడిపించాలని కోరారు. అలాకానిపక్షంలో ప్రత్యామ్నాయ మార్గంగా సెయిల్‌లో విలీనం చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి పెంచాలని తెలిపారు. దీక్షల్లో శ్రీనివాస్ నాయుడు, పుల్లారావు, వి.రామ్మోహన్ కుమార్, సత్యనారాయణ, ఎల్‌వి.రమణ, కామేశ్వరరావు, పి.పెంటారావు, డి.జనార్ధన్, నాయక్ పాల్గొన్నారు.

కౌలు రైతు గుర్తింపు ఎలా?

(మొదటి పేజీ తరువాయి)

పంటల బీమా, ఇతర ప్రభుత్వ పథకాలు, చివరికి పండించిన పంట కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోలేని దుస్థితి కౌలు రైతులది.

ఇప్పటి యాక్ట్‌తో దగానే..

టిడిపి కూటమి సర్కారు తన మేనిఫెస్టోలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులిస్తామని, పథకాలు అమలు చేస్తామని పేర్కొంది. దాంతో గుర్తింపు ఎలా అనే దానిపై కౌల్దార్లలో ఉత్కంఠ నెలకొంది. సిసిఆర్‌సి యాక్ట్‌తో గుర్తింపు కష్టం. అదే జరిగితే రైతులకు ఏటా ఇస్తామన్న రూ.20 వేల ఆర్థిక సాయం సైతం వైసిపి 'భరోసా' మాదిరే అవుతుంది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వలే సిసిఆర్‌సి యాక్ట్‌ను రద్దు చేయడం, లేదంటే కొన్ని నిబంధనలను సమూలంగా మార్చాల్సిన అవస రం ఉందని కౌల్దార్లలో చర్చ జరుగుతుంది. అప్పుడే కూటమి మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు కౌలు రైతుల సంక్షేమం సాకారమవుతుందన్నది కౌలు రైతుల మాట.

నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రొటెం స్పీకరు మహతాబ్‌కు సహకరించేందుకు సీనియర్ లోక్‌సభ సభ్యులను కొడికున్నిల్ సురేష్, టి.ఆర్. బాలు, రాధా మోహన్ సింగ్, ఫగ్గన్ సింగ్ కులస్తే, సుదీప్ బంద్యోపాధ్యాయను రాష్ట్రపతి నియమించారు.

లోక్‌సభ స్పీకరు పదవికి బుధవారం ఎన్నిక జరగనుంది. ఆ తర్వాత ప్రధాని తన మంత్రి మండలిని సభకు పరిచయం చేస్తారు. జూన్ 27న పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించనున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జూన్ 28న చర్చ ప్రారంభమవుతుంది. జులై 2, 3న చర్చకు ప్రధాని సమాధానం ఇస్తారు. కొన్నిరోజుల విరామం తర్వాత జులై 22న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం కోసం మళ్లీ సమావేశాలు జరుగుతాయి.

ప్రొటెం స్పీకర్ నియామకంపై వివాదం

ప్రొటెం స్పీకరుగా బిజెపి నేత, ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికైన భర్తృహరి మహతాబ్ నియామకంపై వివాదంతో లోక్‌సభలో నీలినీడలు కమ్మే అవకాశం ఉంది. ఆయన నియామకం పార్లమెంటు నిబంధనలకు విరుద్ధంగా ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సభలోని సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకరుగా నియమించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ హ్యాండ్ బుక్ చెబుతోందని తెలిపాయి. కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపి కె సురేష్ 1989 నుంచి 2024 వరకు ఎనిమిది సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారని తెలిపాయి. వాస్తవానికి ప్రొటెం స్పీకరుగా కె సురేష్‌ను నియమించాలని, కానీ దళితుడనే కారణంగానే ఆయనను నియమించలేదని ప్రతిపక్షాలు విమర్శించాయి. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా కె సురేష్‌ను నియమించకపోవడంపై కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వెనుక సంఘ్ పరివార్ అగ్రవర్ణ రాజకీయాలు పనిచేశాయని అనుమానించే వారికి బిజెపి సమాధానం ఇవ్వగలదా? అని ప్రశ్నించారు.

అయితే, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరెన్ రిజిజు స్పందిస్తూ, వరుసగా పదవీకాల పరంగా ఎక్కువ కాలం ఎంపిగా పనిచేసిన మహతాబ్‌ను ఎంపిక చేసినట్లు చెప్పారు.

భవనాల కూల్చివేత సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

బిజెపికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నీట్ స్కాంపై విచారణకు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు. శాసనసభలో ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా వైసిపి వ్యవహరించాలని, శాసనసభను బహిష్కరించడం సముచితం కాదని అన్నారు. రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు తీసుకుంటున్న చర్యలను శ్రీనివాసరావు వివరించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను అభినందించారు.

దోసపాడు అసైన్డ్‌భూములు దళితులకే...

- ఏలూరు జిల్లా జెసి కోర్టు తీర్పు
- ఫలించిన ఎనిమిదేళ్ల పోరాటం

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

ఏలూరు జిల్లా దెందులూరు మండలం దోసపాడు గ్రామంలోని అసైన్డ్ భూములను అసలైన అసైన్డ్‌దారులకే పంచాలని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ (జెసి) కోర్టు గురువారం తీర్పు ఇచ్చింది. దీంతో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితులు చేస్తున్న ఎనిమిదేళ్ల సుదీర్ఘ పోరాటానికి న్యాయం జరిగిందని సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. దోసపాడు గ్రామంలోని వందమందికిపైగా దళితులకు 1975లో అప్పటి ప్రభుత్వం 106.14 ఎకరాల భూములను పంపిణీ చేసింది. కొంతకాలం తర్వాత దళితులను బెదిరించి, వివిధ రకాలుగా ప్రలోభపెట్టి అక్రమంగా ఆ భూములను విజయవాడకు చెందిన దేవినేని బాజీ ప్రసాద్, బీహార్‌కు చెందిన పప్పుసింగ్ తదితరులు సొంతం చేసుకున్నారు. ఆ భూముల్లో చేపల చెరువులు తవ్వేసి దర్జాగా అనుభవిస్తున్నారు. అసైన్డ్ భూములు కొనుగోలు చేయడం, ఆక్రమించుకోవడం నేరమంటూ కొంతమంది లోకాయుక్తను ఆశ్రయించారు. అసైన్డ్ భూములు దళితులకే చెందుతాయని, అసైన్డ్ భూములకు సంబంధించి అమ్మకాలు, కొనుగోళ్లు చెల్లవని లోకాయుక్త తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ కబ్జాదారులు జాయింట్ కలెక్టర్ (జెసి) కోర్టును ఆశ్రయించారు. దీంతో, 2016లో బాధితులు కూడా జెసి కోర్టులో తమ కౌంటర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. భూములను సొంతం చేసుకున్న బడాబాబులకు రాజకీయ, ఆర్థిక పలుకుబడి పుష్కలంగా ఉండడంతో రెవెన్యూ అధికారులు వారికి వత్తాసు పలుకుతూ వచ్చారు. తమ భూములను తమకు అప్పగించి న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున దళితులు పోరాటం సాగించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సాగిన ఈ పోరాటంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దోసపాడు నుంచి ఏలూరు కలెక్టరేట్ వరకూ పాదయాత్ర నిర్వహించారు. 22 రోజులపాటు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు, ఆరు రోజులపాటు కలెక్టరేట్ వద్ద వంటావార్పు కార్యక్రమం, తహశీల్దార్ కార్యాలయం వద్ద మూడు రోజులు నిరాహార దీక్షలు చేశారు. భూముల్లోకి ప్రవేశించి చేపలు పట్టడం, చెరువులకు గండికొట్టడం, వరి నాట్లు వేయడం వంటి అనేక పోరాట కార్యక్రమాలు సాగాయి. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ, రాష్ట్ర నేతలు కూడా ఈ పోరాటంలో పాల్గొని దళితులకు అండగా నిలిచారు. పోలీసులను ప్రయోగించి దోసపాడు దళితుల పోరాటాన్ని అణచివేయడానికి అధికార యంత్రాంగం చేయని ప్రయత్నం లేదు. అక్రమ కేసులు బనాయించడం, గ్రామంలో 144 సెక్షన్ అమలు చేసి వేధింపులకు గురిచేయడం వంటి దుర్మార్గపు చర్యలు సాగాయి. అనేకమంది జిల్లా జాయింట్ కలెక్టర్లు మారినప్పటికీ దోసపాడు భూముల సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. ఎట్టకేలకు ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి ఈ నెల 20న తీర్పును వెల్లడించారు. దోసపాడు అసైన్డ్ భూములను అసలైన అసైన్డ్‌దారులకు పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందుకు సంబంధించిన తీర్పు కాపీ బాధితులకు ఆదివారం అందింది. ఇది పేదల పోరాటానికి దక్కిన న్యాయంగా చెప్పొచ్చు. తీర్పుతో వందమందికిపైగా దళిత కుటుంబాలకు న్యాయం జరగనుంది.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాదయాత్ర (ఫైల్ ఫొటో)

జాయింట్ కలెక్టర్ కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి : ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

దోసపాడులో వాస్తవ అసైన్డ్‌దారులకు భూములు అప్పగించాలని జాయింట్ కలెక్టర్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం అమలు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ కోరారు. కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కాపీలను ఏలూరులోని అన్నే భవనంలో వారు విడుదల చేశారు. రెవెన్యూ శాఖ అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి ఈ జడ్జిమెంట్‌ను వెంటనే అమలు చేయాలని, అసలైన అసైన్డ్‌దారులకు పట్టాలు, పాస్‌పుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. భూమి అప్పగించి దానిపై వారికి సర్వహక్కులూ కల్పించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు.

వైసిపి కోసం 42 ఎకరాలు

- మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి కోసం 26 జిల్లాల్లో 42 ఎకరాలకు పైగా భూములను వెయ్యి రూపాయల నామమాత్రపు లీజుకు 33 ఏళ్లకు కేటాయించుకున్నారని మాజీ సిఎం జగన్‌ను ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రాష్ట్రం నీ తాత రాజారెడ్డి జాగీరా? అని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనం నుంచి దోచుకున్న రూ.500 కోట్లతో ప్యాలెస్‌లు కడుతున్నావని ఆరోపించారు. ఒక్కడి భూ దాహానికి కబ్జా అయిన రూ.600 కోట్లకు పైగా విలువైన 42 ఎకరాల్లో 4,200 మంది పేదలకు సెంటు స్థలాలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు. విలాసాల ప్యాలెస్‌ల నిర్మాణానికి అయ్యే రూ.500 కోట్లతో 25 వేల మంది పేదలకు ఇళ్లు కట్టి ఇవ్వొచ్చని తెలిపారు.

నేడు బాధ్యతల స్వీకరణ

విద్య, ఐటిశాఖల మంత్రిగా నారా లోకేష్ సోమవారం బాధ్యతలు తీసుకోనున్నారు. సచివాలయంలోని నాలుగో అంతస్తులో ఉదయం 9:45 గంటలకు స్వీకరించనున్నారు. ఛాంబర్లలో స్థలాభావం వల్ల మీడియా ప్రతినిధులకు అనుమతి లేదని లోకేష్ కార్యాలయం సిబ్బంది చైతన్య ఒక ప్రకటనలో వెల్లడించారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిసుల బిజినెస్ పార్కు, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచి చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూలు 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

ఇందుమూలంగా యావద్మందికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు/లేదా సహ-రుణగ్రహీతకు, లేదా వారి చట్టబద్ధ వారసులు/ప్రతినిధులకు (రుణగ్రహీతలు)కు ప్రత్యేకించి ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)**కు తాకట్టుపెట్టబడినది, టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినవి, వాటిని దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన **25.07.2024**న **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకం యొక్క ఏవేని వాయిదా/కొనసాగకపోవుట యొక్క కారణంలో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని సదరు **25.07.2024**న **సా.2.00గం.లకు ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్టు కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను బ్రాంచి చిరునామా: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, దోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గలెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008** వద్ద **24.07.2024**న లేదా ముందుగా **సా.5.00గం.**లలోగా అభీకృత అధికారికి దాఖలుచేయవలెను.

ఇందు దిగువ వివరించిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అది అక్కడనే"పై సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి విక్రయించబడుతుంది.

క్ర. సం.	రుణ ఖాతా నం.& బ్రాంచి	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా విధానం
3.	TCHHL08 33000100 107489 & TCHIN08 33000100 108342	శ్రీ షేక్ మహబూబ్ బాషా & శ్రీమతి షేక్ ఫరీదా	లోన్ అకౌంట్ నం. టిసిహెచ్‌హెచ్ఎల్0833000100107489 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి రూ.19,30,607/- మరియు లోన్ అకౌంట్ నం. టిసిహెచ్ఐఎస్0833000100108342 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయితేది: 12.08.2023 నాటికి రూ.93,317/-, మొత్తం రూ.20,23,924/-	రూ.26,21,500/- (రూపాయలు ఇరువై ఆరు లక్షల ఇరువై ఒక వేల ఐదు వందలు మాత్రమే)	రూ.2,62,150/- (రూపాయలు రెండు లక్షల అరవై రెండు వేల నూటా యాభై మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: రిజిస్టర్డు సేల్ డీడ్ నం.180/2022 ఆధారంగా శ్రీమతి షేక్ ఫరీదా పేరున ఉన్న దోన్ సబ్-రిజిస్ట్రేషన్, కర్నూలు జిల్లా, దోన్ మున్సిపాలిటీ, దోన్ గ్రామం& మండలం యొక్క వార్డు నం.8 లో సర్వే నం.258లో కొత్తగా నిర్మించిన ఇంటి యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు: సర్వే నం.258** విస్తీర్ణం 70చ.గ.లు కొలతలు: తూర్పు-పడమర: 5 గజాలు, ఉత్తరం-దక్షిణం: 14 గజాలు. **సరిహద్దులు: తూర్పు:** ఇ. మోహన్ సైటు, **పడమర:** సత్యరాజు సైటు, **ఉత్తరం:** ఎం. వెంకటలక్ష్మమ్మ సైటు, **దక్షిణం:** రోడ్డు.

వేలం వద్ద స్వయంగా వారి బిడ్స్‌ను సమర్పించవలసిందిగా ప్రజలందరినీ కోరబడుచున్నది. రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఇందుమూలంగా చివరి అవకాశం ఇవ్వడమేమనగా, ఈ ప్రకటన ప్రచురించిన **30 రోజుల్లో**గా తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించగలరు విఫలం చెందిన ఏదైతే, షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడుతుంది. వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖరుతోసహా)తో, పై చెప్పినట్లుగా బకాయి మొత్తాలు చెల్లించబడినట్లైతే వేలం తేదీకి ముందు చెల్లించినట్లుగా అట్టి సెక్యూర్డ్ డెట్స్, వడ్డీ& ఖర్చులు వంటి మొత్తాలను చెల్లించిన రుజువును అధీకృత అధికారి సంతృప్తిచెందినట్లైతే, ఇ-వేలం నిలిపివేయబడుతుంది.

అమ్మకంతో సంబంధించిన ఏదేని అధికారి లేదా ఇతర వ్యక్తి ఏ డ్యూటీని కలిగిలేరు, అయితే నేరుగా లేదా పరోక్షంగా బిడ్ కొరకు, సేకరించిన లేదా ఏవేని వడ్డీ సేకరణలో స్థిరాస్తి విక్రయించబడుతుంది.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2022లో సిఫారసుచేసిన షరతుల ప్రాతిపదికన మరియు దిగువ తదుపరి షరతులు పాటించుట ద్వారా విక్రయం ఉంటుంది.

ఇ-వేలం అనునది ప్రతి సారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో 25.07.2024న మ.2.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య పోర్టల్ http://bankauctions.in/ ద్వారా నిర్వహించబడుతుంది.

నియమాలు & షరతులు :

1. ఇందు దిగువ షెడ్యూలులో సూచించిన వివరాలు క్రింది సంతకందారుకు తెలిసినంతవరకు చూపబడినవి, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులు లేదా ఒప్పులకు క్రింది సంతకందారు జవాబుదారుడు కారు. బిడ్ మొత్తాలు, బిడ్డరు అగుట, స్థిరాస్తికి ఏవేని ఉత్పన్నమైన ఏవేని వివాదాల సందర్భంలో, అధీకృత అధికారి నిర్ణయం మేరకు వేలంకు వేయబడుతుంది. **2.** స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. **3.** బిడ్ పెంపుదల మొత్తాలు: **రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) 4.** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నీ బ్రాంచీ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున డిమాండ్ డ్రాఫ్టు రూపంలో పై పేర్కొన్న ధరావత్త